ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.27.04.2025 సమయం.07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పహల్గామ్ ఉగ్రవాద దాడి దర్యాప్తును కేంద్ర హోం శాఖ జాతీయ దర్యాప్తు సంస్థ NIA కి అప్పగించింది.
2. ప్రధానమంత్రి నరేంద్ర మోది ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలను ఉద్దేశించి చేసే మన్ కీ బాత్ ప్రసంగం 121 వ సంచిక ఈ ఉదయం 11 గంటలకు ప్రసారం అవుతుంది.
3. దక్షిణ ఇరాన్‌లోని బందర్ అబ్బాస్ సమీపంలోని షాహిద్ రాజీ ఓడరేవులో జరిగిన పేలుడులో 14 మంది మరణించగా, 750 మంది గాయపడ్డారు.
4. ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో భాగంగా కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో గత రాత్రి కోల్‌కతా నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్ మధ్య జరిగిన మ్యాచ్ వర్షం కారణంగా రాద్దైంది.

--------------------

**NIA**

పహల్గామ్ ఉగ్రవాద దాడి దర్యాప్తును హోం మంత్రిత్వ శాఖ జాతీయ దర్యాప్తు సంస్థ NIA కి అప్పగించింది. ఇప్పుడు ఆ సంస్థ ఉగ్రవాద దాడి సంఘటనను దర్యాప్తు చేస్తుందని అదికార వర్గాలు తెలిపాయి. అంతకుముందు, NIA బృందం

ఉగ్రవాద దాడి ప్రదేశాన్ని సందర్శించింది. ఈ నెల 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లోని బైసరన్ అటవీ ప్రాంతంలో జరిగిన ఈ దాడిలో 26 మంది మరణించగా పలువురు గాయపడిన సంగతి తెలిసిందే.

**NSD**

-----------------------

**I&B - MEDIA ADVISORY**

జాతీయభద్రత దృష్ట్యా ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలు, భత్రదతా బలగాల కదలికల గురించి ప్రత్యక్ష ప్రసారం చేయవద్దని కేంద్ర సమాచార ప్రసారాల మంత్రిత్వ శాఖ అన్ని మీడియా ఛానెళ్లకు సూచించింది. జాతీయభద్రతను కాపాడడంలో మీడియా, డిజిటల్ ప్లాట్ ఫారాలు, వ్యక్తులు - కీలక పోత్ర పోషిస్తున్నారని అన్నారు. రక్షణ సమాచారం లేదా కదలికలపై సమగ్ర ప్రసారంపై నియంత్రణ పాటించాలని మంత్రిత్వ శాఖ కోరింది. సున్నితమైన సమాచారం ముందుగా బహిర్గతమైతే అది శత్రువులకు ఉపకరించి, కార్యాచరణపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొంది. గతంలో కార్గిల్ యుద్ధం, ముంబై దాడులు, కాందహార్ హైజాకింక్ లాంటి సంఘటనలు ప్రస్తావిస్తూ మంత్రిత్వ శాఖ - వాటిని రిపోర్టింగ్ చేయడంలో నియంత్రణ లేకపోవడంతో అవాంఛనీయ పరిణామాలకు అవకాశం కలిగిందని గుర్తు చేశారు. భద్రతా దళాలు చేపట్టే ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలను కేబుల్ నెట్ వర్క్ ప్రసారం చేయరాదని కేబుల్ టెలివిజన్ నెట్ వర్క్ సవరణ పేర్కొంటోందని సమాచార మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

-----------------------

**MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈ రోజు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 121వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్‌వర్క్, AIR న్యూస్ వెబ్‌సైట్, సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెల్‌లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ఆకాశవాణి కేంద్రాలు తెలుగు అనువాదాన్ని అదే రోజు రాత్రి 8 గంటలకు పున: ప్రసారం చేస్తాయి.

**NSD**

------------------------

**PM-ROZGAR MELA**

దేశ నిర్మాణంలో యువత పాల్గొని దేశం వేగంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. నిన్న దేశవ్యాప్తంగా 47 ప్రదేశాలలో రోజ్ గార్ మేళా కార్యక్రమం జరిగింది. వివిధ ప్రభుత్వ విభాగాలు, సంస్థలలో కొత్తగా నియమితులైన 51 వేలకు పైగా యువతకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నరేంద్రమోదీ మాట్లాడుతూ... దేశ ఆర్థిక వ్యవస్థ, అంతర్గాత భద్రత, ఆధునిక మౌలిక సదుపాయాల అభివృద్ధి, కార్మికుల జీవితాల్లో మార్పులు తీసుకురావడంలో యువతపై బాధ్యత ఉందని అన్నారు. మేకిన్ ఇండియా ఆలోచనను ప్రోత్సహించేందుకు తమ ప్రభుత్వం బడ్జెట్ లో మ్యానిఫాక్చరింగ్

మిషన్ ను ప్రకటించిందని, ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ఉత్పత్తులను తయారు చేసేందుకు భారత్ లోని యువతకు అవకాశం కల్పిస్తుందని అన్నారు. మరికొన్ని రోజుల్లో ప్రపంచ దృశ్య శ్రవణ వినోద శిఖరాగ్ర సదస్సు వేవ్స్ 2025 ముంబైలో నిర్వహించనున్నట్లు, దేశంలోని యువత సృజనాత్మకతను ప్రదర్శించేందుకు ఈ సదస్సు ముఖ్య వేదికగా నిలుస్తుందని ప్రధానమంత్రి అన్నారు.

**NSD**

------------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

------------------------

**REV NT. IRAN-BLAST**

దక్షిణ ఇరాన్‌లోని బందర్ అబ్బాస్ సమీపంలోని షాహిద్ రాజీ ఓడరేవులో నిన్న జరిగిన పేలుడులో 14 మంది మృతి చెందారు. 750 మంది గాయపడ్డారని ఆ దేశ మంత్రి ఎస్కందర్ మోమెని తెలియజేశారు. హోర్మోజ్గాన్ ప్రావిన్స్ లోని ఓడరేవులో ఇంధన ట్యాంకర్ పేలిన తర్వాత ఈ పేలుడు సంభవించింది. ఈ ఘటనకు గల కారణాలను దర్యాప్తు చేయాలని ఆ దేశ అధ్యక్షుడు మసాద్ పెజెష్కియన్ - ఆదేశించారు. మృతి చెందిన వారి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు నిర్వహించడానికి ఒక మంత్రిని ప్రత్యేక ప్రతినిధిగా ఈ ప్రాంతానికి

పంపినట్లు ఆయన చెప్పారు. పేలుడు వల్ల చమురు కంపెనీలపై ఎటువంటి ప్రభావం పడలేదని ఆ దేశ పెట్రోలియం శుద్ధి పంపిణీ సంస్థ తెలిపింది.

**NSD**

-----------------------

**BHARAT PAVILION - WAVES 2025**

మే 1 నుంచి 4 వరకు ముంబైలో జరిగే WAVES 2025 – సదస్సు పెవిలియన్‌ను భారత్ ఆవిష్కరిస్తుంది. కళా టు కోడ్" అనే ఇతివృత్తంతో జరిగే ఈ సదస్సు వసుధైక కుటుంబకం - అనే స్ఫూర్తితో జరుపుకుంటుంది. దేశ కళాత్మక సంప్రదాయాలు సృజనాత్మకత, సామరస్యం, సాంస్కృతిక దౌత్యానికి ఎలా దారితీశాయో ఈ సదస్సు ప్రదర్శిస్తుంది. ప్రాచీన వారసత్వం, ఆవిష్కరణల ద్వారా భారత్ ఇప్పుడు భవిష్యత్తు పై దృష్టి సారిస్తుంది.

**NSD**

-----------------------

**IMD – HEATWAVE**

రానున్న నాలుగు రోజుల్లో దేశంలోని పలు ప్రాంతాల్లో తీవ్రమైన వేసవి వేడి నెలకొంటుందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. రాజస్థాన్, మధ్యప్రదేశ్, హర్యానా, పంజాబ్ లో తీవ్రమైన వేడి పరిస్థితి ఉంటుందని బీహార్, ఝార్ఖండ్, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, కోస్తా ఆంధ్రప్రదేశ్ లో తీవ్రమైన వేడి ఉక్క పోత ఉంటాయని వాతావరణ శాఖ తెలియజేసింది. పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, రాజస్థాన్ లో రానున్న రెండు రోజులు గరిష్ట ఉష్ణోగ్రతల్లో చెప్పుకోదగ్గ మార్పు

ఉండదని అయితే ఈశాన్య భారతదేశంలో మాత్రం ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణా శాఖ తెలియజేసింది.

**NSD**

------------------------

**IPL CRICKET**

ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో భాగంగా కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో గత రాత్రి కోల్‌కతా నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్ మధ్య జరిగిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దైంది. ముందుగా బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 201 పరుగులు చేసింది. 202 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో కోల్‌కతా నైట్ రైడర్స్ ఒక ఓవర్ ముగిసే సమయానికి వికెట్ కోల్పోకుండా 7 పరుగులు చేయగా ఆ సమయంలో వర్షం కారణంగా ఆట రద్దు కావడంతో ఇరు జట్లకు చెరో పాయింట్ కేటాయించారు. పంజాబ్ కింగ్స్ జట్టు 11 పాయింట్లతో నాల్గవ స్థానంలో ఉండగా, కెకెఆర్ ఏడు పాయింట్లతో ఏడో స్థానంలో ఉంది.

కాగా ఈరోజు ముంబైలో జరిగే మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ జట్టు, లక్నో సూపర్ జెయింట్స్ తో తలపడుతుంది. ఈ మ్యాచ్ మధ్యాహ్నం మూడున్నర గంటలకు ప్రారంభమవుతుంది. ఢిల్లీలో జరిగే మరొక మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడుతుంది. ఈ మ్యాచ్ ఈ రాత్రి ఏడున్నర గంటలకు ప్రారంభమవుతుంది.

**NSD**

------------------------

**Bharat Summit**

రాజకీయాల్లో ఒక కొత్త శకం, కొత్త వ్యవస్థ రావలసిన అవసరం ఉందని లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. దేశంలో, ప్రపంచంలో ప్రజల సమస్యలను సరిగా అర్థం చేసుకుని ఆగ్రహాన్ని, ద్వేషాన్ని, భయాన్ని తొలగించే రాజకీయాలు అవసరమని ఆయన అన్నారు. హైదరాబాదులో జరిగిన భారత్ సమ్మిట్ ప్లీనరీ సమావేశాన్ని ఉద్దేశించి రాహుల్ గాంధీ ప్రసంగించారు.

**MSL**

---------------------

**ఎండ్**

ఆకాశవాణి జాతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

------------------------

**BHARAT PAVILION - WAVES 2025**

As the world gathers for WAVES 2025 from May 1-4, 2025 - the World Audio Visual and Entertainment Summit in Mumbai - India will proudly unveil the Bharat Pavilion, a vibrant tribute to the country's profound legacy of storytelling and its growing influence in the global media and entertainment landscape.Guided by the theme "Kala to Code" the Pavilion will celebrate India's spirit of Vasudhaiva Kutumbakam - the world is one family - and showcase how the country's artistic traditions have long been a beacon of creativity, harmony and cultural diplomacy. Rooted in legacy and driven by innovation, India now looks to the future - ready to lead the world in storytelling, technology and transformative cultural exchange.

**IPL CRICKET**

In IPL T20 cricket, the Kolkata Knight Riders and Punjab Kings shared points after their match was abandoned due to incessant rain and thunderstorms at Eden Gardens in Kolkata last night. Chasing a target of 202 runs, Kolkata Knight Riders were 7 for no loss after one over, when rain stopped play.Earlier, opting to bat, Punjab Kings posted 201 for four in the stipulated 20 overs, with Priyansh Arya and Prabhsimran Singh smashing half-centuries and sharing a 120-run opening-wicket stand. Priyansh Arya scored 69, while Prabhsimran Singh made 83. For Kolkata, Vaibhav Arora claimed two wickets.Punjab Kings are now placed fourth in the table with 11 points from nine games, while KKR are seventh with seven points from nine matches.In a double-header today, Mumbai Indians will face Lucknow Super Giants in Mumbai at 3:30 in the afternoon, while Delhi Capitals will take on Royal Challengers Bengaluru in Delhi at 7:30 this evening.

**MORN. IRAN-BLAST**

The death toll from a devastating explosion that rocked the sprawling Shahid Rajaee Port near Bandar Abbas in southern Iran yesterday has risen to 14, with at least 750 others injured. Interior Minister Eskandar Momeni informed this. The blast occurred after a fuel tanker exploded for unknown reasons at the port in Hormozgan Province. President Masoud Pezeshkian, in a statement on social media expressed his sorrow and sympathy with the victims and issued an order to investigate the causes of the incident. He said the Interior Minister had been sent to the region as his special representative to conduct a thorough investigation into the incident. The National Iranian Petroleum Refining and Distribution Company said that the oil facilities were not affected by the blast. Meanwhile, Iranian Foreign Minister Abbas Araghchi has expressed satisfaction with the progress made in indirect nuclear talks with the United States. He made the remarks while speaking to reporters after the third round of indirect negotiations between Iran and the United States in Muscat, Oman yesterday. He said negotiations are proceeding well and remain satisfactory. He added that both parties are determined to reach an agreement.He noted that Oman, as the facilitating country, would determine the details of the next round of the talks, which is likely to be held next Saturday.

**Mann Ki Baat**

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the Mann Ki Baat programme on Akashvani today at 11 AM. It will be the 121st episode of the monthly radio programme. The programme will be broadcast across the entire Akashvani and Doordarshan network, the AIR News website, and the Newsonair mobile app. It will also be live-streamed on the YouTube channels of AIR News, DD News, the PMO, and the Ministry of Information and Broadcasting. Akashvani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast.

**NIA**

The Ministry of Home Affairs has handed over the investigation of the Pahalgam terror attack to the National Investigation Agency (NIA). Sources said that now the agency will formally probe the terror attack incident. Earlier, the NIA team had visited the terror attack site. The attack took place on 22nd of this month in the Baisaran forest area of Pahalgam in Jammu and Kashmir in which 26 people were killed and many injured.

**MEDIA Advisory**

The Information and Broadcasting Ministry has issued an advisory to all media channels to refrain from showing live coverage of anti-terrorist operations and movement of security forces in the interest of national security. It said that the media, digital platforms, and individuals play a vital role in safeguarding national security. The Ministry asked them to refrain from reporting based on sources-based information related to defence operations or movement. It said, premature disclosure of sensitive information may inadvertently assist hostile elements and endanger operational effectiveness and the safety of personnel.

**IMD - HEATWAVE**

India Meteorological Department (IMD) has forecast heatwave conditions over Rajasthan, Madhya Pradesh, Haryana and Punjab during next four days. It has also predicted hot and humid weather is likely to prevail over Bihar, Jharkhand, Kerala, Tamil Nadu, Puducherry and Coastal Andhra Pradesh. IMD said, there will be no significant change in maximum temperatures over Punjab, Haryana, Chandigarh, Delhi and Rajasthan

during next two days. The weather department has also predicted that heavy to very heavy rainfall spell is likely to continue over Northeast India till tomorrow. Light to moderate rainfall accompanied with thunderstorm is likely over East Madhya Pradesh, Vidarbha, Chhattisgarh, East Uttar Pradesh, Gangetic West Bengal, Chhattisgarh, Bihar and Jharkhand.

**PM-ROZGAR MELA**: The 15th Rozgar Mela was held at 47 locations across the country today. The new recruits will join the Central Government in various Ministries and Departments. Prime Minister Narendra Modi distributed over 51 thousand appointment letters to newly appointed youth in various government departments through video conferencing today. Speaking at the event Prime Minister Narendra Modi has said when youth participates in nation building, the nation develops rapidly and also makes its mark in the world. He said, with their hard work and innovation today the youth of the country is showing the world how much potential the nation has. He said youth who received their appointment letters today have a big responsibility to strengthen the nation's economy, internal security, develop modern infrastructure and bring changes in the lives of labourers. He also said, in a few days, the World Audio Visual and Entertainment Summit WAVES 2025 is going to be organized in Mumbai and added that the young creators of the country are getting such a platform for the first time.

**Bharat Summit:** Opposition Leader in the Lok Sabha and Congress senior leader Rahul Gandhi called for a new order of politics, which can counter anger, fear and hatred by understanding the people’s issues in the country and in the rest of the world. He addressed the plenary session at the ongoing Bharat Summit being held in Hyderabad. Calling for a global progressive movement, Rahul Gandhi shared his experiences from his Padayatra held from Kanyakumari to Kashmir. He stressed the need to regain democratic spaces which diminished. Earlier, Chief Minister Revanth Reddy said his government’s mantra is fulfilling dreams of people of all sections. Stating that youth, women and farmers are key stakeholders for the Government in State, the Chief Minister said various measures, programmes and schemes are being implemented in State for various sections.